సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ఎస్ మార్గ్ .బి ., ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

---

**తేదీ: 01/08/2020**

**శివం సహకారి బ్యాంక్ లి., ఇచ్చల్ కరంజి, కోల్హాపూర్, మహారాష్ట్ర -**
**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు),**
**సెక్షన్ 35 A క్రింద నిర్దేశాలు**

మే 18, 2018 తేదీ జారీచేసిన DCBS.CO.BSD-I/D-6/12.22.351/2017-18 ఆదేశాలద్వారా, **శివం సహకారి బ్యాంక్ లి., ఇచ్చల్ కరంజి, కోల్హాపూర్, మహారాష్ట్ర,** మే 19, 2018 పని ముగింపు వేళల నుండి, నిర్దేశాల పరిధిలోకి తేబడినది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి అదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, మే 21, 2020 తేదీన జారీ చేసిన చివరి ఆదేశం DOR.CO.AID/D-81/12.22.351/2019-20 ద్వారా, జులై 31, 2020 వరకు సమీక్షకులోబడి, పొడిగించబడింది.

2. రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే మేరకు), సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35 A (సెక్షన్ 56తో సహా), ద్వారా తమకు దఖలు పరచబడ్డ అధికారాలు వినియోగించి, పైన పేర్కొన్న బ్యాంకుకు

మే 18, 2018 తేదీ DCBS.CO.BSD-1/D-6/12.22.351/2017-18 ద్వారా జారీ చేయబడి, ఆ తరువాత ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, చివరిసారి జులై 31, 2020 వరకు పొడిగించబడ్డ నిర్దేశాలు, మరొక మూడు నెలలు (అనగా ఆగస్ట్ 01, 2020 నుండి అక్టోబర్ 31, 2020 వరకు) బ్యాంకుకు వర్తిస్తాయని, DOR.CO.AID./D-5/12.22.351/2020-21, తేదీ జులై 24, 2020 ద్వారా అదేశించడం జరిగిందని, ప్రజలకు తెలియజేయడమైనది. ఈ ఆదేశాలు తిరిగి సమీక్షించ వచ్చు.

3. పైన తెలిపిన నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పూ లేదు. కాలపరిమితి పెంచుతూ, జులై 24, 2020 తేదీన జారీచేసిన DOR.CO.AID/D-5/12.22.351/2020-21 ఆదేశాల ప్రతి, **శివం సహకారి బ్యాంక్ లి., ఇచల్ కరంజి, కొల్హాపూర్, మహారాష్ట్ర** ఆవరణలో, ప్రజల సమాచారార్థం, ప్రదర్శించబడినది.

4. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

(యోగేశ్ దయాల్)

**పత్రికా ప్రకటన: 2020-2021/130** చీఫ్ జనరల్ మానేజర్